# కంచ గచ్చిబౌలి భూముల కేసులో

# సుప్రీం కీలక ఆదేశాలు

- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది
- హెచ్‌సీయూ భూములపై తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌కు సుప్రీం ఆదేశాలు
- హెచ్‌సీయూలో మరోసారి ఉద్రిక్తత

**హైదరాబాద్, ఏప్రిల్ 3, 2025 (నవభూమి ప్రతినిధి):** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొదంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది.

చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.

తెలంగాణ ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు.

ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

**హెచ్‌సీయూ భూములపై తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌కు సుప్రీం ఆదేశాలు**

కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈరోజు ( గురువారం ) సాయంత్రం 3.30 గంటలకు నివేదిక ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌కు సుప్రీం ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. తుది ఆదేశాల వరకూ కంచ గచ్చిబౌలి భూముల్లో ఎటువంటి పనులను చేపట్టకూడదని స్పష్టం చేసింది. హైకోర్టులో జరిగే విచారణపై తాము ఎలాంటి 'స్టే' ఇవ్వడం లేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. మధ్యాహ్నం 3:30 గంటల తర్వాత తదుపరి ఉత్తర్వులు ఇస్తామని.. అంతవరకు అక్కడ చెట్లు నరకవద్దని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరింది. అత్యవసరంగా విచారణ జరపాలని పిటిషనర్



తరపు న్యాయవాదులు కోరారు. కంచ గచ్చిబౌలి భూముల్లో వన్యప్రాణులు ఉన్న చోట భూములు చదును చేయాలంటే నిపుణుల కమిటీ పర్యటించాలని, అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, అవన్నీ ఏమీ చేయకుండా పర్యవరణానికి హానీ కలిగించేలా అకస్మాత్తుగా తెలంగాణ సర్కార్ చర్యలు చేపడుతోందని తెలిపారు. గతంలో సుప్రీం ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా అక్కడ అధికారులు వ్యవహరిస్తున్నారని.. కొన్ని రోజులుగా భూముల వద్ద ఉద్రిక్త పరిస్థితులు కూడా నెలకొన్నాయని సుప్రీంకు పిటిషనర్ తెలిపారు. సుప్రీం తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టేయాలంటే నిపుణుల కమిటీ వేయాల్సి ఉంటుందని.. కానీ పర్యావరణానికి హానీ కలిగించేలా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పనులపై వెంటనే విచారణ చేపట్టాలని జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందు మెన్షన్ చేశారు.

దీనిపై వెంటనే స్పందించిన ధర్మాసనం.. మధ్యాహ్నం 3.45 గంటలకు విచారణ చేపడతామని తెలిపింది. మధ్యాహ్నం 3.30 గంటలలోగా కంచ గచ్చిబౌలి స్థలాన్ని సందర్శించి మధ్యంతర నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)కు సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు చెట్లు నరకకుండా చూడాలని తెలంగాణ చీఫ్ సెక్రటరీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు రిజిస్ట్రార్ నివేదిక ఇచ్చాక.. మధ్యాహ్నం 3.45 గంటలకు సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టనుంది. ఈ వివాదంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సుప్రీంకోర్టుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. హైకోర్టులో జరిగే విచారణపై తాము ఎలాంటి 'స్టే' ఇవ్వడం లేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

**హెచ్‌సీయూలో మరోసారి ఉద్రిక్తత**

మరోవైపు హెచ్‌సీయూలో మరోసారి ఏబీవీపీ విద్యార్థులు నిరసనలు చేపట్టారు. యూనివర్సిటీలోకి వెళ్లేందుకు విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు ప్రయత్నిస్తున్నారు. దీంతో వారిని అదుపు చేసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. నిరసన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భూములు వేలం వేయొద్దంటూ విద్యార్థులు ఆందోళనకు దిగారు. దీంతో యూనివర్సిటీ ఎంట్రెన్స్ గేట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. గోడలు గేట్లను దూకి ఇప్పటికే ఏబీవీపీ విద్యార్థులు యూనివర్సిటీలోకి ప్రవేశించారు. దీంతో ఘటన స్థలానికి పోలీసులు భారీగా చేరుకుంటున్నారు.

**సచివాలయం ముట్టడికి...**

అలాగే సచివాలయం ముట్టడికి విద్యార్థి సంఘాలు యత్నించాయి. దీంతో వారిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేవారు. సచివాలయం ముట్టడికి విద్యార్థి సంఘాల పిలుపు నేపథ్యంలో సచివాలయం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. కంచ గచ్చిబౌలి భూముల వేలంపై నిరసనకు దిగారు. ఓయూలో అప్రజాస్వామిక సర్క్యులర్ వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ముట్టడి నేపథ్యంలో సచివాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.




నవభూమి

హైదరాబాద్

04 ఏప్రిల్,2025 శుక్రవారం|పేజీలు:9

www.epaper.navabhoomi.in


# త్వరలో బీఆర్ఎస్ అవినీతిపై

# సాక్ష్యాలతో బయటపెడతాం

- దొంగే దొంగ అన్నట్లు మాధవరం కృష్ణారావు తీరును చూస్తే ప్రజలకు అర్థమవుతోంది : కాంగ్రెస్ నేత బండి రమేష్ తీవ్ర విమర్శలు
- గత పదేళ్లలో కూకట్‌పల్లిలో చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములను టీఆర్ఎస్ నేతలు అక్రమంగా కబ్జా చేశారు
- టిఆర్ఎస్ నేతల అవినీతిని బయటపెట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- యూనివర్సిటీ భూముల విషయంలో విద్యార్థులు మోసపోవద్దు
- తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ నిజస్వరూపాన్ని అర్థం చేసుకున్నారు ఇక దానికి భవిష్యత్తు లేదు

**కూకట్‌పల్లి, ఏప్రియల్ 3, నవభూమి ప్రతినిధి :** టీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్ల పాలనలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలన్నింటినీ సాక్ష్యాదారాలతో బహిర్గతం చేస్తామని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఘాటుగా హెచ్చరించారు. కూకట్ పల్లి శాసనసభ్యుడు హెచ్ సి యు భూములపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ ఒడ్డిని విమర్శించడంపై ఆయన ఘాటుగా స్పందించారు. బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన టీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదాన్ని విద్యార్థులను ముసుగుగా ఉపయోగించి రాజకీయ లబ్ధి పొందాలని టీఆర్ఎస్ కుట్ర పన్నుతోందని రమేష్ ధ్వజమెత్తారు. ఈ అంశాన్ని ఎన్నికల రాజకీయాలకు ఉపయోగించేందుకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దొంగే దొంగ అన్నట్లు కృష్ణారావు తీరును చూస్తే ప్రజలకు అర్థమవుతోంది అంటూ ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గత పదేళ్లలో కూకట్పల్లి నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములను టీఆర్ఎస్ నేతలు అక్రమంగా కబ్జా చేశారని, వీటన్నింటిని బయటపెట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములను రక్షించేందుకు కీలక చర్యలు తీసుకుంటున్నామని, హౌసింగ్ బోర్డ్‌కు చెందిన ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్ వేస్తున్నామని రమేష్ వివరించారు. యూనివర్సిటీ భూముల విషయంలో విద్యార్థులు మోసపోవద్దని, రాజకీయ కుతంత్రాలకు బలికావద్దని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో 1,200 మంది విద్యార్థులను బలిగొన్న చరిత్ర



టీఆర్ఎస్‌దే. ఇప్పుడు మరోసారి హెచ్సీయూ విద్యార్థులను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూస్తోంది అంటూ ఆయన మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా అమలుకాలేదని రమేష్ విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు కేవలం హామీలకే పరిమితమయ్యాయని, తెలంగాణ ప్రజలు టీఆర్ఎస్ నిజస్వరూపాన్ని అర్థం చేసుకున్నారని తెలిపారు. ఇక బీఆర్ఎస్ కు భవిష్యత్తు లేదు. ప్రజలు వారి మోసపూరిత పాలనను గమనించి తగిన మూల్యం చెల్లిస్తారని తేల్చిచెప్పారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం రోజుకు 16 గంటలు పనిచేస్తున్నారని, నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం, స్కిల్ యూనివర్సిటీ వంటి ప్రణాళికలు అమలు చేస్తున్నారని రమేష్ తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ, అదనంగా 9 నిత్యావసర వస్తువుల కిట్‌ను అందించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, లక్ష్మయ్య, దండగుల యాదగిరి, పుష్ప రెడ్డి, గోపిశెట్టి రాఘవేంద్ర, కుక్కల రమేష్, మేకల రమేష్, మధు గౌడ్, ఐజాచ్, శివ చౌదరి, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లలో ఆదిభట్ల కమిషనర్‌కు అవార్డు






**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 3 (నవభూమి ప్రతినిధి):** ఆస్తి పన్ను వసూళ్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు సీడీఎంఏ నుండి కన్సిస్టెంట్ అచీవర్ అవార్డ్ లభించింది. ఈ మేరకు గురువారం నగరంలో జరిగిన మున్సిపల్ కమిషనర్ల సమావేశంలో సీడీఎంఏ కమిషనర్ టికె శ్రీదేవి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆదిభట్ల పురపాలికలో ఆస్తిపన్ను వసూలుకి సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అచివర్స్ సర్టిఫికెట్ తో పాటు వరుసగా రెండు ఆర్థిక సంవత్సరాలలోనూ ఆస్తి పన్ను వసూళ్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు కన్సిస్టెంట్ అచీవర్ అవార్డుకో ఆయన ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ మాట్లాడుతూ గత రెండు ఆర్థిక సంవత్సరాలు అత్యధికంగా ఆస్తిపన్ను వసూళ్లను చేపట్టినందుకుగాను తనకు ఈ అవార్డు లభించడం ఆనందంగా ఉందని చెప్పారు. పన్ను వసూళ్లలో మున్సిపల్ సిబ్బంది సహకారాన్ని ఆయన కొనియాడారు

## ఏబీవీపీ కార్యకర్తలను అదుపులోకి కూకట్‌పల్లి పోలీసులు

### హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయానికి వ్యతిరేకంగా ఏబీవీపీ నిరసన




**కూకట్‌పల్లి, ఏప్రియల్ 3, నవభూమి ప్రతినిధి :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూమిని ఐటీ పార్క్ అభివృద్ధికి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ ఛలో హెచ్ సి యు కార్యక్రమం చేపట్టింది. ఈ నిరసనలో భాగంగా, కూకట్‌పల్లి ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థులు, యూనివర్సిటీ భూములను వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగించడం సరికాదని అభిప్రాయపడుతుండగా, ప్రభుత్వం ఈ భూమిని అభివృద్ధికి కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. విద్యార్థి సంఘాలు, విపక్ష పార్టీలు ఈ భూ విక్రయానికి వ్యతిరేకంగా నిరసనలు కొనసాగిస్తున్నాయి.

## పారా లీగల్ వాలంటీర్లతో సమీక్షా సమావేశం

**కొత్తగూడెం ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** పారాలీగల్ వాలంటీర్లతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్చి నెలకు సంబంధించి పారా లీగల్ వాలంటీర్స్ నిర్వహించిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమని, న్యాయాన్ని మరింత చేరువ చేయడం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు.

# హైజాక్స్ ఆయుర్వేద హాస్పిటల్‌ను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

■ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 3, నవభూమి ప్రతినిధి :** కూకట్పల్లి బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని ఎం.ఐ.జిలో హైజాక్స్ ఆయుర్ హాస్పిటల్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై హాస్పిటల్‌ను ప్రారంభించారు. హాస్పిటల్ యాజమాన్యం వారి ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందుకు ఆయనకు ఘన సన్మానం జరిపింది. ప్రారంభోత్సవ అనంతరం, వడ్డేపల్లి రాజేశ్వరరావు హాస్పిటల్‌లో అందించనున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఆయుర్వేద వైద్యంలో హైజాక్స్ ఆయుర్ హాస్పిటల్ అందించే వైద్య సేవలు కేవలం ఈ ప్రాంత ప్రజలకు మాత్రమే కాకుండా, ఇతర దూర ప్రాంతాల ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. డాక్టర్ ఎన్. నాగరాజు ఆధ్వర్యంలో హాస్పిటల్ నడుస్తుందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. పేషెంట్లకు అధునాతనమైన ఆయుర్వేద చికిత్స అందించడంతో పాటు, మంచి పేరు తెచ్చుకోవాలని డాక్టర్ నాగరాజుకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వైద్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మేడిపల్లి ఫార్మా భూముల సర్వేలో తీవ్ర ఉద్రిక్తత

■ అధికారులను అడ్డుకున్న అసైన్డ్, పట్టా భూముల రైతులు

■ పోలీసు బలగాలతో సర్వేకు పూనుకున్న అధికారులు

■ ఆడుకున్న రైతుల అరెస్టుతో ఉద్రిక్త వాతావరణం

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 3 (నవభూమి ప్రతినిధి):** తమ పట్టా భూములపై కోర్టులో స్టే ఉండగా హద్దురాళ్లను ఎలా ఏర్పాటు చేస్తారని రైతులు రెవెన్యూ అధికారులను అడ్డుకోవడంతో మేడిపల్లి నక్కర్త గ్రామంలో భూసర్వేలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామంలో గత ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం అసైన్డ్, పట్టా భూములను సేకరించి పరిహారం సైతం అందజేసింది. ఆ భూములలో సర్వే నిర్వహించి హద్దు రాళ్లను ఏర్పాటు చేయడానికి ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, యాచారం తహసీల్దార్ అయ్యప్ప, రెవెన్యూ సిబ్బందితో అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ కేవీపీ రాజు, సీఐల ఆధ్వర్యంలో 200 మంది పోలీసు బలగాలతో గట్టి బందోబస్తు నడుమ గ్రామంలోకి చేరుకున్నారు. దీంతో గ్రామంలోని రైతులు తమ పట్టా భూముల్లోకి అధికారులు ఎలా వస్తారని నిలదీశారు. అధికారులను ప్రశ్నిస్తుండగా పోలీసులు రైతులను అరెస్టు చేయడంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పట్టా భూముల పై కోర్టులో స్టే ఉందని వాటి వద్దకు వస్తే ఊరుకునేది లేదని రైతులు స్పష్టం చేశారు. పరిహారం చెల్లించిన భూములలో హద్దురాళ్లను ఏర్పాటు చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. అదేవిధంగా అసైన్డ్ భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్లను ఇస్తామని నేటి వరకు ఇవ్వలేదని, పొజిషన్ సైతం చూయించలేదని, గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే భూములలో అడుగుపెట్టాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే 60 రోజుల్లోగా సర్వే పూర్తి చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేస్తామని అధికారులు వెల్లడించారు









## బిజేవైఎం ఆధ్వర్యంలో నిరసన

### సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చేపట్టాలి

### సిఎం దిష్టిబొమ్మ దగ్ధం



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 3:(నవభూమి ప్రతినిధి)** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాఠీ ఛార్జ్ చేయడాని మొన్న జరిగినచలో హెసియు కార్యక్రమంలో లిబిజవైఎం నాయకుల పట్ల పోలీస్ లు ప్రవర్తన విధానాని భారతీయ జనతా యువమోర్చా వ్యతిరేకించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి వై ఎంఆధ్వర్యంలో లికాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా నిరసన , దిష్టి బొమ్మ దహనం,కార్యక్రమాలు జిల్లాలోని అన్ని సెంటర్లలో నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందివిశ్వవిద్యాలయం భూములను కాపాడుకోవాలి అదేవిధంగా పర్యావరణాన్ని మూగజీవాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్న అమాయక విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం పట్ల బాధ్యతలి వహిస్తూ రేవంత్ రెడ్డి తక్షణమే బహిర్గత క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేస్తూ.. కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో సూరారం చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఒక్కంటి దయాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరాల మహేష్ కుమార్ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల విజయసాయి జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కంది శ్రీరాములు అసెంబ్లీ కో కన్వీనర్ శ్యామ్ కిరణ్ బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ఈశ్వర్ విజయ్ కుమార్ మణి రాజేష్ రాహుల్ బబ్లు నర్సింగ్ యశ్వంత్ మనీష్ తేజ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 3 :** అల్వాల్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద అల్వాల్ కురుమ సంఘం యూత్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరులు దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో అనిల్ కుమార్ కురుమ వెంకటేష్ కురుమ జయ పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ఫిర్యాదు

### ప్రభుత్వంపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

### డ్రోన్ ఎగరేసిన ఇద్దరిపై కేసు నమోదు: నోటీసుల జారీ

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 3:** బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం, ఎన్.ఎస్.యు.ఐ. విభాగం నాయకులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో, ఫేక్ ఫోటోలు, వీడియోలతో వైరల్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో అనుమతి లేకుండా డ్రోన్ ఎగరేసిన ఇద్దరిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు

# సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరం

■ సీఎం చిత్రపటానికి మహిళా కాంగ్రెస్ నేతల పాలాభిషేకం





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 3 (నవభూమి ప్రతినిధి):** సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం అని, బియ్యం పంపిణీ పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంచాల మండల పరిధిలోని ఆగపల్లి గ్రామంలో మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు లక్కుమల్ల కల్పన, ఏ బ్లాక్ అధ్యక్షురాలు దూసరి లావణ్య ల ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం రేషన్ కార్డు దారులకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలకు నిజమైన ఆహారభద్రత లభిస్తుందని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న సన్న బియ్యం పంపిణీ నిర్ణయంతో ఎంతోమంది నిరుపేదలు మంచి ఆహారాన్ని పొందగలుగుతారని అన్నారు. సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల పక్షపాతిగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, బాలశివుడు గౌడ్, చీమల జంగయ్య, రమాకాంత్ రెడ్డి, ఎరుపుల రాజు, బాలయ్య, గ్రామ అధ్యక్షుడు సావద్ రాజు, సాయిలు, అజయ్, అనిల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాల 2025 ప్రధానోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ

■ ఆవిష్కరణ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం ఇందుమతి శ్రీరంగం దంపతులు





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 03, (నవభూమి ప్రతినిధి) :** హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ వారి మంగళ శాసనాలతో స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం అన్నారు. సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాల 2025 ప్రధానోత్సవ బ్రోచర్ ని గురువారం టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం ఇందుమతి శ్రీరంగం దంపతులు పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 5న ఉప్పల్ భాగయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఉగాది వేడుకల సంబరాలు పురస్కరించుకొని బ్రాహ్మణ సమాజానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు ఇతర రంగాలలో విజయం సాధించిన ప్రముఖ వ్యక్తులను సన్మానించనున్నారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సోదరీ సోదరమణులందరు పెద్ద ఎత్తున హాజరై ఉగాది పురస్కారాలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారల కన్వీనర్ ఆర్ సి మూర్తి, సీ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, సీ తెలంగాణ అధ్యక్షులు సాయి ప్రసాద్, సమన్వయకర్త శరన్ కండల, జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ పీసపాటి, శ్రీరంగం ఫౌండేషన్ కో- చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, రాజ్య లక్ష్మి యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, శశి హరి, పవన్, లక్ష్మి మోహన్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కిగౌడ్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 03 ఏప్రిల్-** దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కార్పొరేటర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు పొరపాటుగా ఒప్పుకోవాలి అని డిమాండ్ చేసిన మధుయాష్కి గౌడ్ టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ , మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఈరోజు పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. వివిధ అనారోగ్యాల కారణం నృత్యం ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం మధుయాష్కీ గౌడ్ సంప్రదించారు. స్పందించిన ఆయన మంత్రి శ్రీధర్ బాబు ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించారు. ఈ మేరకు మన్సూరాబాద్ కు చెందిన తంగేళ్ల పవన్ (రూ.35,000/-), బి.యన్.రెడ్డి నగర్ కు చెందిన చింతకాయల ఆంజనేయులు (రూ. 60వేలు), లింగోజిగూడ మారుతి నగర్ కు చెందిన తిప్పర్తి అనసూయ (రూ.59 వేలు) , లింగోజిగూడ ధర్మపురి కాలనీ చెందిన గోరంట రాజేంద్రప్రసాద్ (రూ.85 వేలు), బాలాపూర్ కు చెందిన తాళ్ల అశోక్ కుమార్ గౌడ్ ( రూ.60 వేలు) , సరూర్నగర్ వైశాలి నగర్ కు చెందిన అన్నం తరుణ్ రెడ్డి ( రూ. 60 వేలు) లకు చెక్కులను మధుయాష్కీ గౌడ్ గురువారం వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ తో ఎంతోమంది పేదలకు వైద్య సహాయం అందుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయితే గౌని శ్రీనివాస్ గౌడ్ చంప పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్ ముదిరాజ్, రావుల కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , కార్పొరేటర్ సుజాత నాయక్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వెట్టి చాకిరిపై తిరగబడ్డ తెలంగాణ తొలితరం పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 03, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ లో వెట్టి చాకిరి పైన దురాగతాల పైన తిరగబడ్డ తెలంగాణ తొలి తరం పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కొమరయ్య జయంతి సందర్భంగా గురువారం గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో బోయిన్పల్లి డివిజన్ అంజయ్య నగర్ లోని ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దండగుల యాదగిరి, లక్ష్మయ్య, మల్లికార్జున్ యాదవ్, కనకరాజు, కుంటయ్య, షహేన్షా, మోహన్, అశోక్, అస్లాం, అంజాద్, ముస్తాఫ్ అలీ, అక్తర్, గౌస్, గోపాల్, శ్రీను, మల్లేష్, సందీప్, వెంకటేష్, ఆనంద్, మహేష్, శివ చౌదరి, రమణ, శ్రావణి, సభ, ప్రీతి, సల్మా తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### జేఎన్టీయూ హెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. కిషన్ కుమార్ రెడ్డి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 03, (నవభూమి ప్రతినిధి) :** కృత్రిమ మేధస్సు ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జేఎన్టీయూ హెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. కిషన్ కుమార్ రెడ్డి తెలిపారు. జేఎన్టీయుహెచ్ యూనివర్సిటీలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఐటీ తరపున సీఆర్సీలో స్పిరిట్ 2025 ఫెస్టివల్ భాగంగా గురువారం జనరేటివ్ ఏఐ వర్క్ షాప్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె కిషన్ కూమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జివి నర్సింహ రెడ్డి, హెచ్వోడీ ప్రొఫెసర్ ఉమారాణి వక్తలుగా రవితేజ ఫౌండర్ ఆఫ్ వర్టోసిటి, డి. నిహార్ కో ఫౌండర్ ఆఫ్ కోడ్ డెల్ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో కృత్రిమ మేధస్సును ప్రతి రంగంలో ఉపయోగించి అద్భుతమైన ప్రగతి సాధిస్తారని అన్నారు. కృత్రిమ మేధస్సు రంగంలో విద్య, ఉపాధి, వ్యాపార పరంగా ప్రపంచ వ్యాప్తంగా అద్భుతమైన అవకాశాలు ఉన్నందున విద్యార్థులు గతంలో జరిగిన పరిశోధనల్లోని లోపాలపై, నూతన ఆవిష్కరణల కొరకు బలమైన లక్ష్యాలు నిర్దేశించుకొని కష్టపడి ఇష్టంతో చదువుకొని ప్రకృతి కనుగుణంగా ముందుకు సాగుతూ నూతన పరిశోధనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఫ్యాకల్టీ నవీణ్ కుమార్, స్టూడెంట్ కోఆర్డినేటర్ సుకుమార్ రెడ్డి, కార్తీకేయ శర్మ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

# హెచ్‌సీయూ భూముల అన్యాక్రాంతంపై బీజేపీ నిరసన

- యన్. వంశీ రెడ్డి నేతృత్వంలో బిజెపి శ్రేణులతో కలిసి ప్లకార్డులతో ప్రదర్శన
- కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- కాంక్రీట్ జంగిల్‌గా మారుస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు



**కూకట్‌పల్లి, ఏప్రియల్ 3, నవభూమి ప్రతినిధి :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని అడవి భూములను ప్రభుత్వం అన్యాక్రాంతం చేస్తున్నట్లు ఆరోపిస్తూ, బీజేపీ నేతలు గురువారం వివేకానంద నగర్ లోని వివేకానంద విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వివేకానంద నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ యన్. వంశీ రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీ రెడ్డి మాట్లాడుతూ కంచ గచ్చిబౌలి ప్రాంతంలో ఉన్న హెచ్‌సీయూ అడవి భూమిని ప్రభుత్వం ఆక్రమించి కాంక్రీట్ జంగిల్‌గా మారుస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తోంది అని ఆరోపించారు. జాతీయ పక్షిగా గుర్తింపు పొందిన నెమళ్లకు, ఇతర వన్యప్రాణులకు ఇది సహజ నివాస స్థలం అన్నారు. కానీ, ప్రభుత్వం అభివృద్ధి పేరిట ఈ భూములను ఆక్రమించి, ప్రకృతికి ముప్పు కలిగిస్తోందని, ఈ విధంగా కొనసాగితే భవిష్యత్తులో హైదరాబాద్ తీవ్ర ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వంశీ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు హెచ్చరిక చేస్తూ, హెచ్‌సీయూ భూములను కాపాడేందుకు, ప్రకృతిని రక్షించేందుకు అవసరమైతే పెద్ద స్థాయిలో ఉద్యమాన్ని చేపడతామని స్పష్టం చేశారు. విద్యార్థులు, స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు ఈ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా కలసి కట్టుగా రావాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్, నర్సింగరావు, శంకరన్న, శ్రీనివాస్, గోపాలరావు, రేపన్ రాజు, భాస్కర్ రెడ్డి, వేణు, మమత, జైయశ్రీ, రేణుక, సందీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం

- ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 03, (నవభూమి ప్రతినిధి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. హెచ్సీయులో జరుగుతున్న విధ్వంసం ప్రజలకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఇప్పటికే ప్రజలు గమనిస్తున్నారని, నాడు కెసిఆర్ ప్రకృతిని కాపాడుతూ హరితహారం పేరుతో చెట్లు నాటి జీవరాశులకు, భవిష్యత్ తరాలకు ప్రాణాధారమైన ఆక్సిజన్ శాతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా చెరువులు, కుంటలు ప్రాజెక్టులతో జలకళతో తెలంగాణ రాష్ట్రం పరిపూర్ణంగా ఉండేదని.. కానీ నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని ఎక్కడ చూసినా ఎండిన చెరువులు..కుంటలు, అభివృద్ధి పేరుతో చెట్లు నరకడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇవన్నీ కూడా ప్రజలకు తెలియ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా రాబోయే రోజుల్లో అధికారంలోకి వస్తుందని, ప్రతీ కార్యకర్తను కూడా పార్టీ గుర్తుపెట్టుకుని వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ నెల 27వ తేదీన జరుగు ప్లీనరీ కార్యక్రమాన్ని విజయం వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, భద్రయ్య, గిరిబాబు, సంతోష్, గోపరాజు, శ్రీనివాస్ రావు, కలిదిండి రోజా, బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, మేడిప్లస్ శ్రీనివాస్, సయ్యద్ ముజీద్, మారబోయిన రవి యాదవ్, శ్రీకాంత్, సాయి మిద్దెల మల్లారెడ్డి, ఆర్.కె.గౌడ్, తిరుమలేష్, శ్రీనివాస్ గౌడ్, సలీం పాషా, బాబు మియా, ఎడివి శ్రీకాంత్, పండరి శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఓక్‌వుడ్ స్కూల్లో ఘనంగా ప్రపంచ పరిశుభ్రత దినోత్సవ వేడుకలు








**ఎల్‌బినగర్,ఏప్రిల్ 03, (నవభూమి ప్రతినిధి) :** ప్రపంచ పరిశుభ్రత దినోత్సవం (ప్రపంచ పరిశుభ్రత దినోత్సవము) వేడుకలు ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ బ్రాంచ్‌లో ఎంతో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరయ్యారు. పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్ అయిన డా. గోపాల్ రెడ్డి శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మరియు స్థిరమైన అభివృద్ధి ప్రాముఖ్యతపై మాట్లాడారు.

కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్‌లు, ప్రిన్సిపాల్ శర్మాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్కూల్ అడ్మినిస్ట్రేటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ పై నాటికలు, పోటీలు, స్పీచ్‌లు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు శుభ్రతపై విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించి, శుభ్రత యొక్క ప్రాముఖ్యత గురించి వివరణాత్మకంగా చెప్పారు. స్వచ్ఛత ప్రతిజ్ఞ ద్వారా విద్యార్థులు తమ పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేశారు.

డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ "శుభ్రత అనేది వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యత కూడా. మానసిక స్వచ్ఛత, శారీరక పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత సమాజాన్ని అభివృద్ధిపరచడానికి ఎంతో అవసరం. విద్యార్థులు చిన్నప్పటి నుండే పరిశుభ్రతను అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు." అని డా. గోపాల్ రెడ్డి తెలిపారు.

ప్రిన్సిపాల్ శర్మాజీ మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలోనే పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అత్యంత అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో శుభ్రతా ప్రాముఖ్యతపై మంచి ప్రభావాన్ని చూపిందని అన్నారు.

**భవిష్యత్తుకు నడిపించే ఒక గొప్ప ప్రేరణ**

ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ పట్ల గాఢమైన అవగాహనను కలిగించింది. ప్రపంచ పరిశుభ్రత దినోత్సవాన్ని ప్రతి ఏటా మరింత ఉత్సాహంగా జరపాలని, సమాజానికి ఉపయోగపడేలా కొత్త ఆలోచనలు, శుభ్రతా కార్యక్రమాలు అమలు చేయాలని నిర్ణయించుకున్నారు.

# సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

## మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి






**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 3:** 135 డివిజన్ వెంకటాపురం లోని సుభాష్ నగర్ ఇందిరానగర్ కాలనీలో నీ 143 వ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ ను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు సబితా అనిల్ కిషోర్ మరియు శాంతి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ సుగుణ భాయి ఉప్పల్ రెండు ఏఎస్ఓ సంధ్య రేషన్ షాప్ డీలర్ల ప్రెసిడెంట్ బాల్ రెడ్డి జనరల్ సెక్రెటరీ వై శివకుమార్ స్థానిక నాయకులు అనిల్ కిషోర్ గౌడ్ సయ్యద్ మోసిన్ సంపత్ చంద్రశేఖర్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఆకస్మిక భారీ వర్షంతో అతలాకుతలమైన ప్రజలు

## రోడ్లన్నీ జలమయం కావడంతో ట్రాఫిక్ జామ్





**కంటోన్మెంట్ , అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 3 :** ఆకస్మికంగా కురుస్తున్న భారీ వర్షంతో నగరవాసులతోపాటు కంటోన్మెంట్ అల్వాల్ ప్రాంత వాసులు అతలా కుతలమైనారు. సుమారు రెండు గంటల పాటు కురిసిన వర్షంతో రోడ్లన్నీ జలమయమైపోయిన . కాలనీలో నీరు రావడంతో కాలనీవాసులు ఆందోళన చెందారు. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమైనాయి నిండు వేసవి కాలంలో ఒక్కసారిగా అకాల వర్షం కురవడంతో ప్రజలు ఆందోళన చెందారు. ట్రాఫిక్ పోలీసులు ఎక్కడికక్కడ ట్రాఫిక్ ను నియంత్రించారు .

# కొంపల్లిలో హైడ్రా కూల్చివేతలు



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 3:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జయభేరి పార్క్ లోని సినీ ప్లానెట్ లైన్ లో కొంపల్లి కమిషనర్ కృష్ణారెడ్డి 33 టీపీఓ రాకేష్ ఆధ్వర్యంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న దుకాణాలను మున్సిపల్ సిబ్బంది కూల్చివేసారు. రోడ్డు 60 ఫీట్లకు విస్తీర్ణం కానున్న పక్షంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలకు 15 రోజుల క్రితమే సమాచారం ఇచ్చి తదనంతరం సమాచారం మేరకు కూల్చివేశారు

# సీఎం రేవంత్ రెడ్డి ఏదైనా పని అనుకుంటే సాధించి చూపెడతారు

■ కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 03, (నవభూమి ప్రతినిధి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైనా పని అనుకుంటే సాధించి చూపెడతారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ఓల్డ్ బోయిన్పల్లి లో పార్టీకార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య గురువారం అంజయ్య నగర్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టే ఏ పథకమైన ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీ కార్యకర్త నాయకుడి పై ఉందని అన్నారు. దేశంలో ముందుగా ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ పథకం ద్వారా లక్షల మంది పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో లబ్ది చేకూరుతుందన్నారు. గతంలో లావు రకం బియ్యం లబ్ధిదారులు అమ్ముకునేవారని ప్రస్తుతం ఈ సన్న బియ్యం పంపిణీ ద్వారా అలాంటి పరిస్థితి ఏర్పడదన్నారు. పేద, వెనుకబడిన యువతకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు రాజీవ్ యువశక్తి పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ పథకం ద్వారా రూ.50 వేల నుండి నాలుగు లక్షల వరకు ఆర్దిక సాయాన్ని అందిస్తారని, ఇందులో 75 శాతం సబ్సిడీ ఇవ్వడం ద్వారా యువతకు ఎంతో లబ్ది చేకూరుతుందన్నారు. ఈ పథకాన్ని ఉపయోగించుకొని అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో దండగుల యాదగిరి, లక్ష్మయ్య, మల్లికార్జున్ యాదవ్, కనకరాజు, కుంటయ్య, షహేన్నా, మోహన్ ,అశోక్, అస్లాం, అంజాద్, ముస్తాఫ్ అలీ,అక్తర్, గౌస్, గోపాల్, శ్రీను, మల్లేష్, సందీప్, వెంకటేష్, ఆనంద్, మహేష్, శివ చౌదరి, రమణ, శ్రావణి, సభ, ప్రీతి , సల్మా పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావం దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 3:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశంముఖ్య అతిథిలు జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర చారి స్టేట్ ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు దాసరి శ్యాంరావ్ గారు పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఏప్రిల్ 6 వ తేది ని పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మున్సిపాలిటీ పరిధిలో 9 గ్రామాలు రెండు తండాలు వివిధ కాలనీలలో పార్టీ జండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించి అనంతరం అదేరోజు శ్రీ సీతారాముల కళ్యాణం కార్యక్రమంలో ప్రతి బీజేపీ నాయకులు కార్యకర్తలు తప్పకుండ పాల్గొని సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది ఏప్రిల్ 14 వ తేది జరగబోయే భారతరత్న డా బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నాలుగు రోజుల ముందు నుండే బీజేపీ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు డిసెంబర్ 25 న భారతరత్న అటల్ బీహారి వాజ్ పేయి శత జయంతి సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సుపరిపాలన దినోత్సవాలు నిర్వహించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ ఏ మల్లేష్ యాదవ్ సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ భానుగౌడ్, మున్సిపల్ మహిళామోర్చా అధ్యక్షురాలు ఎన్ రోజా,ఎం వెంకటేష్ నాయక్,శ్రీధర్ గౌడ్,రాజ్ కుమార్, చిన్నా ముదిరాజ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రశ్నించే గొంతులు పాలకుల అణిచివేత సభను విజయవంతం చేయండి

■ గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్య కిరణ్



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 3 :** ప్రజాయుద్ధనౌక గద్దర్ పై కాల్పులు జరిపి 28 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 6 ఏప్రిల్ న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్యకిరణ్ పిలుపునిచ్చారు . గురువారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర గోడ పత్రికను విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం శ్రమించి హక్కుల కోసం పోరాడిన నాయకుడు ప్రజా యుద్ధ నౌక గద్దరని చెప్పారు. ఏప్రిల్ 6న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సభకు పెద్ద సంఖ్యలో గద్దర్ అభిమానులు, ప్రజా సంఘాలు నాయకులు సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు గుడిమల్ల వినోద్, కరణం కిషన్, డాక్టర్ గద్దం శ్రీనివాస్, దాసరి విశాల్ , కాడరం వినయ్ కుమార్, మోహన్ నాతే , మారుతి, సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు , గిరి, మురళి, ఇతర సంఘాల నాయకులు అభిమానులు పాల్గొన్నారు

# విలువైన సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మాలని చూడడం సిగ్గుచేటు

## సీనియర్ న్యాయవాది సిందం శ్రీకాంత్



**కూకట్‌పల్లి, ఏప్రియల్ 3, నవభూమి ప్రతినిధి:** సీఎం రేవంత్ రెడ్డి ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి వాటి కోసం విలువైన సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మాలని చూడడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ న్యాయవాది శ్రీకాంత్ విమర్శించారు. యూనివర్సిటీ భూముల విక్రయాన్ని అడ్డుకోవడానికి నిరసన తెలుపుతున్న విద్యార్థులపై అమానుషంగా లాటి చార్జీలు చేసి కేసులు బనాయించడం కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనం అని ఆయన విమర్శించారు. గతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణ అంటూ ఉదర గొట్టే ఉపన్యాసాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి ఇప్పుడు పర్యావరణ సంరక్షణ, వన్యప్రాణి పరిరక్షణ అనే విషయాలు గుర్తుకు లేవా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపద సృష్టించడం చేతకాక.. సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి సొమ్ము చేసుకోవాలని చూస్తుందని ఆరోపించారు. ఇదే పరిస్థితులు కొనసాగితే పర్యావరణ దెబ్బతిని రాబోయే రోజుల్లో ఢిల్లీ తరహా కాలుష్యం పెరిగి హైదరాబాద్ నగరంలో కూడా పిలవడానికి స్వచ్ఛమైన గాలి కూడా కరువై ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ రకమైన దుర్మార్గమైన చర్యలను మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇంత దుర్మార్గం తన నియోజకవర్గంలో జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఒకవైపు టిఆర్ఎస్ పార్టీ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ ఉంటే, మరోకవైపు బి ఆర్ఎస్ ఎమ్మెల్యేని అని చెప్పుకునే గాంధీ ఎందుకు మాట్లాడలేదన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజల పక్షాన నిలబడాలని ఆయన డిమాండ్ చేశారు

# కొంపల్లి కమిషనర్ కృష్ణారెడ్డికి అప్రిసేషన్ సర్టిఫికెట్




**కుత్బుల్లాపూర్– ఏప్రిల్ 3:(నవభూమి: ప్రతినిధి )** డాక్టర్ ఎంసిఆర్లో హెచ్ఆర్ డిఐ జరిగిన రివ్యూ మీటింగ్ లో శానిటేషన్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, ఎల్ఆర్ఎస్ వివిధ అంశాలను రివ్యూ చేయడం జరిగింది ఈ రివ్యూ లో భాగంగా 2024–25 ఆర్థిక సంవత్సరంలో ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ లో మంచి వసూలు సాధించినందుకు కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి కి అప్రిసేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీ ఎన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆస్తి పన్నులు సమయానికి చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు

# పాల్వంచ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా జైనుల్లా బుద్దీన్

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 3 నవభూమి జిల్లా బ్యూరో:** పాల్వంచ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్, నవభూమి పాల్వంచ ప్రతినిధి ఎండి. జైనుల్లా బుద్దీన్ నియమితులైయ్యారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అయనను క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఎంపిక చేసినట్లు అధ్యక్ష, కార్యదర్శులు ప్రకటించారు. 1989 సంవత్సరం లో ఆంధ్రప్రభ పత్రిక విలేఖరిగా పాల్వంచ కు పరిచయమయ్యారు. ఆనాటి నుండి నేటి వరకు పలు పత్రికలలో అయన ప్రస్థానం కొనసాగుతూనే ఉంది

# ఆటిజంతో బాధపడుతున్న చిన్నారుల తల్లిదండ్రుల కోసం

# ప్రత్యేకంగా పుస్తకం తీసుకువచ్చిన ముగ్ధ కల్రా

**ఖైరతాబాద్ ఏప్రిల్ 03( నవభూమి ప్రతినిధి)–** ఆటిజం తో బాధపడుతున్న చిన్నారుల తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా పుస్తకం తీసుకువచ్చిన ముగ్ధ కల్రా ముంబై, ఇండియా : ఆటిజం పట్ల అవగాహన మరియు అంగీకార నెలగా ఏప్రిల్‌ను నిర్వహిస్తోన్న వేళ, సమ్మిళిత విధానాలు, ముందస్తు జోక్యం , సంరక్షకుల శ్రేయస్సు వంటి అంశాల పట్ల ప్రతి ఒక్కరి దృష్టి మళ్లింది. 1970లో ఆటిజం సొసైటీ ఆఫ్ అమెరికా ప్రారంభించగా , ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవంగా ఏప్రిల్ 2 ను (ఐక్యరాజ్యసమితి గుర్తించింది) ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారిప్పుడు. ఈ సంవత్సరం , " వ్యత్యాసాలు వేడుక చేయండి" నేపథ్యం తో ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు. , ఇళ్ళు, పాఠశాలలు, కార్యాలయాలు మరియు సమాజాలలో న్యూరో వైవిధ్యాన్ని స్వీకరించడాన్ని , సమ్మిళిత పర్యావరణ వ్యవస్థ సృష్టిని ఇది ప్రోత్సహిస్తుంది. ఈ దినోత్సవం పురస్కరించుకుని , ముగ్ధ కల్రా రాసిన "ఐ సీ యు, ఐ గెట్ యు: ది సెల్ఫ్-కేర్ గైడ్ ఫర్ స్పెషల్ నీడ్స్ పేరెంట్స్" అనే సంచలనాత్మక పుస్తకంను ఆవిష్కరించింది బుకోస్మియా సంస్థ. బెంగళూరులో జరిగిన



ఇండియా ఇంక్లూజన్ సమ్మిట్ , ఇండియన్ న్యూరో డైవర్సిటీ సమ్మిట్ సందర్భంగా విడుదల చేయబడిన ఈ పుస్తకం కుటుంబాలు, విద్యావేత్తలు మరియు యజమానులకు అత్యుత్తమ సహచరునిగా నిలవనుందని ముగ్ధ చెప్పారు. ఈ పుస్తకం వైవిధ్యభరితమైన పిల్లల తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న భావోద్వేగ, ఆర్థిక , సామాజిక సవాళ్లను చర్చిస్తుంది. ముఖ్యంగా భారతదేశంలో, వ్యవస్థాగత మద్దతు సరిపోదని ముగ్ధ చెబుతూ తన వ్యక్తిగత అనుభవాలను కూడా జోడించారు. ఆచరణాత్మక వ్యూహాలు, పరిజ్ఞానం అందిస్తూనే , సంరక్షకులు తమ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వమని ఈ పుస్తకం ప్రోత్సహిస్తుంది . కార్పొరేట్లు సంరక్షకులను నియమించుకున్నప్పుడు, వారు మొత్తం కుటుంబాలను మరింత స్థిరమైన, సంతృప్తికరమైన జీవితాలను గడపడానికి శక్తివంతం చేస్తారని ముగ్ధ వివరించారు.

# మల్కాజిగిరి నియోజకవర్గంలోని

# రైల్వేకు సంబంధించిన పనులను చేపట్టండి

■ రైల్వే అధికారులను కలిసి విజ్ఞప్తి చేసిన మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి





**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 3 :** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని మల్కాజ్గిరి అల్వాల్ ప్రాంతంలో రైల్వే ట్రాక్ ఇతర సంబంధిత పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ డివిజన్ల మేనేజర్లు రైల్వే శాఖ డివిజన్ రైల్వే మేనేజర్ భరేష్ కుమార్ జైన్ మరియు లోకేష్ విష్ణోయి లను గురువారం కలిసి మల్కాజ్గిరి శాసనసభ్యులు వినతిపత్రం సమర్పించారు .మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని రాధాకృష్ణ నగర్ వద్ద నూతనంగా నిర్మించిన రైల్వేస్టేషన్ కు రాధాకృష్ణ నగర్ నగర్ స్టేషన్ గా నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు .మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ముంపును నివారించేందుకు కొత్త బస్తి నాలా వద్ద రైల్వే టన్నెల్ విస్తరించాలని, బొల్లారం బజార్ మరియు ఆల్వాల్ రైల్వే స్టేషన్ మధ్యలోని జనప్రియ అపార్ట్మెంట్ వద్ద ఆర్.యు.బి.ని విస్తరించాలని, అల్వాల్ డివిజన్ పరిధిలోని మహాబోధి స్కూల్ వద్ద స్టార్మ్ వాటర్ డ్రైన్ ను ఆర్.సి.సి బాక్స్ డ్రైన్ గా మారిస్తే ప్రజలకు వరద ముంపు నుండి విముక్తి కలుగుతుందని, వెంటనే పనులు చేయించాలని మౌలాలి డివిజన్ పరిధిలోని %ుజ% హనుమాన్ నగర్లో డ్రైనేజ్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని చెప్పారు .మౌలాలి %యూ××జ. ×ూా% ఇండస్ట్రియల్ లో ఏరియాలో సివరేజ్ లైన్ ఏర్పాటు చేయాలని మరియు శ్రీనగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, రావుల అంజయ్య, జగదీష్ గౌడ్, అమీనుద్దిన్, ఢిల్లీ పరమేష్, బైరు అనిల్, ఉష శ్రీ, సంతోష్ నాయుడు, శరణ్ గిరి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ అతీనా అకాడమీ స్కూల్‌ను

# ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 3:(నవభూమిప్రతినిధి)–** యోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి సాయిబాబా కాలనీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ అతీనా అకాడమీ స్కూల్ ను ప్రారంభించారు..అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను వీక్షించి వారిని అభినందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూదేశ భవిష్యత్తు తరగతి గదిలోనే భద్రపరిచి ఉంటుందనిఅన్నారు..విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగతల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు శ్రీ అతీనా అకాడమీ స్కూల్ వ్యవస్థాపకులకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ కత్తి శ్రీకాంత్, నాగరాజు, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్



రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,రాముగౌడ్, కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి, బైరి శివకుమార్ గౌడ్, మల్లేష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్, శేషాద్రి యాదగిరి, సాయి యాదవ్, సదానందం గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామ నవమి వేడుకలకు హాజరుకావాలని రావుల శేషగిరికి ఆహ్వానం





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 3:(నవభూమి ప్రతినిధి)** శ్రీరామనవమి మహోత్సవానికి 125. డివిజన్ గాజుల రామారం. రావుల శేషగిరి రావు ని. జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్. సీఐ నరసింహ సార్ ని.ఆహ్వానించిన. రావి నారాయణరెడ్డి నగర్. అసోసియేషన్ అధ్యక్షులు సాతాల గోపాల్. అడ్వైజర్ కే గోపి. ఎస్ నరసింహ. ఎస్ ప్రసాద్. ఎం రాజు. తదితరులు పాల్గొనడం జరిగింది

## గాజులరామారంలో ఎఫ్‌టిఎల్ స్థలాలను పరిశీలించిన హైడ్రా కమీషనర్ రంగానాథ్





**నవభూమి/కుత్బుల్లాపూర్-** గాజులరామారంలోని ప్రభుత్వ భూముల పలు సర్వే నంబర్లలో ఏఫ్ టియల్ స్థలాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.ఆక్రమణలకు గురైన భూముల వివరాలు,అధికారులను అడిగి తెలుసుకున్న రంగనాథ్ తో తోటి అధికారులు ఉన్నారు.

## భక్తులకు అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు: ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం ఏప్రిల్ 3 నవభూమి ప్రతినిధి:** ఈ నెల 6,7 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న శ్రీరామనవమి, పట్టాభిషేక మహోత్సవానికి ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఇందులో భాగంగానే పార్కింగ్ స్థలాలు,కళ్యాణ మంటపం,సెక్టార్లు, లడ్డూ,తలంబ్రాల కౌంటర్ల వద్దకు భక్తులు సులభంగా కనుగొని అక్కడికి చేరుకునే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక QR కోడ్ ను, ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు.

# ప్రపంచ వాణిజ్యానికి 'హరప్పా నాగరికత' పునాది

■ **ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టు డాక్టర్ స్మితా ఎస్ కుమార్**





**హైదరాబాద్, ఏప్రిల్ 3, 2025 (నవభూమి ప్రతినిధి):** ప్రపంచ వాణిజ్యానికి 'హరప్పా నాగరికత' పునాది వేసిందని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టు డాక్టర్ స్మితా ఎస్ కుమార్ తెలిపారు. మహీంద్రా యూనివర్సిటీ హరప్పా నాగరికత ఇండస్ వ్యాలీ సివిలైజేషన్ – ఐవీసీ కనుగొని వందేళ్ల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా డాక్టర్ స్మితా ఎస్ కుమార్ మాట్లాడుతూ ఈ నాగరికత ఆర్థిక, సాంస్కృతిక, భాషా, సాంకేతిక రంగాల్లో దీర్ఘకాల ప్రభావాన్ని కలిగి ఉందన్నారు. ఇది కేవలం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయడమే కాదని, భిన్న సంస్కృతుల మధ్య పరస్పర మార్పిడి ద్వారా భవిష్యత్ గ్లోబల్ వ్యాపార వ్యవస్థకు పునాది వేసిందన్నారు.ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేదూరి మాట్లాడుతూ ఇండస్ లోయ నాగరికతపై మేధో సంపత్తిని పెంపొందించేందుకు విభిన్న రంగాల నిపుణులను ఒకేచోట చేర్చామన్నారు. అంతరశాఖల పరిశోధనకు మహీంద్రా యూనివర్సిటీ కట్టుబడి ఉందన్నారు. అందుకు ఈ సింపోజియం ఒక ఉదాహరణ అన్నారు. ఈ ప్రాజెక్ట్ మరింత ముందుకు సాగేందుకు ఇది మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. భారతీయ చరిత్రకు మూలస్థంభంగా నిలిచిన ఈ నాగరికతను గుర్తు చేసుకుంటూ.. ప్రఖ్యాత నిపుణులు, పండితులు దీని చారిత్రక, పురావస్తు, భాషా ప్రాధాన్యతపై చర్చించారు. ఈ సింపోజియం మహీంద్రా యూనివర్సిటీ పరిశోధనా బృందం చేపట్టిన అంతరశాఖల పరిశోధనా ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్వహించారు. హరప్పా లిపిని డీకోడ్ చేయడానికి ప్రయత్నిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో మీడియా %ు% కమ్యూనికేషన్, హ్యూమానిటీస్ %ు% సోషల్ సైన్సెస్, భాషాశాస్త్రం, కాగ్నిటివ్ సైన్సెస్, కృత్రిమ మేధస్సు, చరిత్ర వంటి విభాగాలకు చెందిన పరిశోధకులు పాల్గొంటున్నారు. అంతరశాఖల సింపోజియంలో 5,000 సంవత్సరాలకు పైగా పురాతనమైన హరప్పా నాగరికత వివిధ అంశాలపై ప్రఖ్యాత నిపుణులు అమూల్యమైన విశ్లేషణలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా 100,000 సంవత్సరాల కంటే పురాతనమైన మానవ నిర్మిత శిలాయుగ పరికరాల ప్రదర్శన నిలిచింది. ఈ కీలకమైన ఆవిష్కరణ, ప్రాచీన మానవ సమాజాల్లోని సాంకేతిక పురోగమనాన్ని అర్థం చేసుకోవడానికి అపూర్వమైన అవగాహనను కలిగిస్తుంది. హరప్పా నాగరికతకు చెందిన అరుదైన పురా వస్తువులు కూడా ప్రదర్శించబడ్డాయి. ఇది భారతీయ వారసత్వం గొప్పతనాన్ని మరింత దగ్గర చేసింది. ఈ సింపోజియంలో ప్రముఖ విద్యావేత్తల ప్రసంగాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. హైదరాబాదు విశ్వవిద్యాలయం గౌరవ ప్రొఫెసర్, పురావస్తు శాస్త్రవేత్త ప్రొఫెసర్ కేపీ రావు, హైదరాబాదు విశ్వవిద్యాలయం చరిత్ర విభాగాధిపతి ప్రొఫెసర్ సుచంద్రా ఘోష్, ఐఐఐటీ హైదరాబాదు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాధికా ప్రసంగించారు. ఈ పరిశోధన బృందంలో డాక్టర్ రాహుల్ దాస్ అసోసియేట్ ప్రొఫెసర్, జర్నలిజం, డిజిటల్ మీడియా కమ్యూనికేషన్ స్కూల్), డాక్టర్ శ్రీదేవి పొల్పక్కరా (అసిస్టెంట్ ప్రొఫెసర్, లింగ్విస్టిక్స్, ఎకోల్ సెంట్రాలే ఇంజినీరింగ్ స్కూల్), డాక్టర్ పరోమితా దాస్ గుప్తా (అసిస్టెంట్ ప్రొఫెసర్, చరిత్ర, లా స్కూల్), డాక్టర్ సుందర్ బుక్యా (అసిస్టెంట్ ప్రొఫెసర్, కాగ్నిటివ్ సైన్స్, ఎకోల్ సెంట్రాలే ఇంజినీరింగ్ స్కూల్), డాక్టర్ నిధి గోయల్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, ఏఐ, ఎకోల్ సెంట్రాలే ఇంజినీరింగ్ స్కూల్) వంటి నిపుణులు భిన్న రంగాల పరిజ్ఞానాన్ని కలిపి ప్రాజెక్ట్‌కు మౌలిక ఆధారాన్ని అందిస్తున్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్




**కుత్బుల్లాపూర్ - ఏ ప్రిల్ 3:(నవభూమి ప్రతినిధి)** రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 10, 11,12 డివిజన్లలోకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి మరియు అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి గార్లలి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, రఫియా బేగం, కడియాల ఇందిర, శ్రీనివాస్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కోలన్ జీవన్ రెడ్డి, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, ఏలూరు సత్య(నాని), కృష్ణమ రాజు, శ్రీశైలం యాదవ్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, విజయ్, వర్మ రాజు,రమేష్, శ్రీనివాస్ రాజు (మీసాలరాజు),లింగాల గంగాధర్, రాజి రెడ్డి, పంగా శ్రీనివాసరావు, ఫణి,ఏనుగుల మధుసూదన్ రెడ్డి,నవీన్, శ్రీనివాస్, విష్ణు, సాయి రాజ్, శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు వర్మ రాజు, చిరంజీవి, వీరబాబు, రాంచందర్ నాయక్, రఘు, వీరబాబు, పితాని శ్రీనివాసరావు, ఎం శ్రీను, మొరంపూడి శ్రీనివాస్,హరియా నాయక్, సాయి, లోకంద్, మురళి కృష్ణ, అరవింద్, తిరుపతి రెడ్డి, ప్రవీణ్ (లడ్డు), కోటేశ్వరి, మౌలేశ్వరరావు, మల్లికార్జున్, నవ్య, సురేందర్, మౌళీశ్వర్, తులసి దాస్, రవీందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, మురళి, హరీష్, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్, గిరీష్,జీతూ, శ్రీదేవి, యశోద, లక్ష్మి, గౌస్,గిరిజ కుమార్, సునీత, బిక్కన్ షా, కరుణ, నగిన, నాగరాజు యాదవ్, రామానాయుడు, గోలి శ్రీనివాస్, సత్తి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రామ, రాధా, అమరావతి, సరితా, బిక్కన్ షా,సత్య వతి, దేవి, శివ కుమార్, పవన్, సుబ్బు, మొహ్మద్, దినేష్,వెంకట్ రావు యాదవ్, నవీన్, రఘు, వీణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్శిటీ వద్ద
# ఉదయం ఆందోళన.. సాయంత్రం సంబరాలు

- భారీగా తరలివచ్చిన ఏబీవీపీ నాయకులు
- సెకండ్ గేట్ వద్ద అరెస్టు చేసిన పోలీసులు
- సుప్రీంకోర్టు స్టే విధించడంపై విద్యార్థుల హర్షం

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 3:** సెంట్రల్ యూనివర్సిటీ వద్ద రోజంతా విద్యార్థుల ఆందోళన కొనసాగగా సాయంత్రం సంబరాలు జరిగాయి. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంతో ఆందోళనకారులు హర్షాతిరేకం వ్యక్తం చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో అనేక మంది విద్యార్థులు హెచ్సీయూ విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా గురువారం గచ్చిబౌలికి చేరుకున్నారు. సెకండ్ గేట్ వద్దకు వచ్చి లోపలికి వెళ్లడానికి తీవ్రంగా ప్రయత్నించి గేటు ముందు బైఠాయించి ధర్నా చేశారు. భారీగా మోహరించి ఉన్న పోలీసులు ఏబీవీపీ నాయకులను అరెస్టు చేసి డీసీఎం వ్యానులో ఎక్కించి పోలీస్ స్టేషనుకు తరలించారు. ఏబీవీపీ నాయకులు, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు ఆ భూములను సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించాలంటూ డిమాండ్ చేశారు. బుల్డోజర్లతో చెట్లను తొలగించడం ఆపివేయాలని డిమాండ్ చేశారు. జంతువులు, పక్షులు, వన్యప్రాణులను ఆగం చేయవద్దని, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీయవద్దని విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బంది ప్రభుత్వాన్ని కోరారు.

సుప్రీంకోర్టు ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి ఆ భూముల్లో ఏమి జరుగుతుందో తెలుసుకొని నివేదిక పంపించాలని ఉదయం తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రారును ఆదేశించింది. రిజిస్ట్రార్ నివేదిక ఆధారంగా ఆ భూములపై సుప్రీంకోర్టు స్టే విధించింది. నెల రోజుల్లోగా నిపుణుల కమిటీని వేసి ఆరు నెలల్లోగా పూర్తిస్థాయి నివేదికను అందించాల్సిందిగా సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని సాయంత్రం ఆదేశించింది.సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో సాయంత్రం కేంద్రీయ విశ్వవిద్యాలయం మెయిన్ గేట్ వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. వర్షంలో తడుస్తూనే పాటలు పాడుకుంటూ, నృత్యాలు చేస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.











# బోడుప్పల్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 3, 2025 (నవభూమి ప్రతినిధి):** గురువారం నాడు బోడుప్పల్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్లో, విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకలు కనుల పండుగగా జరిగాయి. ఈ వేడుకలను ,ముఖ్యఅతిథిగా విచ్చేసిన లోటస్ ల్యాప్ విద్యా సంస్థల చైర్మన్ ,తెలంగాణ గ్రీన్ స్కూల్స్ అంబాసిడర్ ,ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారులు ,విద్యారత్న, లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నల్లకోటు వేసుకుని ,టోపీ పెట్టుకుని ఎంతో ముద్దుగా ఉల్లాసంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి విద్యార్థుల తల్లిదండ్రులు స్నాతకోత్సవ దుస్తుల్లో తమ పిల్లలను చూసి ఎంతో మురిసిపోయారు, మరియు తల్లిదండ్రులు తమ చిన్నారులు విద్యా జీవితంలో మరో కీలకమైలు రాయిని దాటి ఉన్నత స్థాయికి చేరుకోవడాన్ని చూసి ఆనందంతో ఉప్పొంగి పోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ స్నాతకోత్సవ వేడుకలు అనేవి విద్యార్థి జీవితంలో ఒక చిరస్మరణీయమైన ఘట్టమని, ఈ వేడుక విద్యార్థి కష్టపడిన ఫలితాన్ని గుర్తించే తన విద్యా ప్రయాణానికి ఒక కొత్త ముందడుగు వేసే సందర్భం అని తెలియజేయడం జరిగింది, మరియు విద్యార్థులలో సమగ్ర అభివృద్ధి ,సృజనాత్మకత పెంపొందించుకోవడం ఎంత ముఖ్యమో వివరించడం జరిగింది. నైతిక విలువలు మానవీయత మరియు విద్యతో ముందుకు సాగితే మాత్రమే సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దుకోగలరని వివరించడం జరిగింది. నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులుగా ఎదిగేందుకు కృషి చేద్దామని ,ఈనాటి విద్యార్థులు భవిష్యత్తులో ఒక డాక్టర్ ,లాయర్ ,ఇంజనీర్, న్యాయవాది, రాజకీయ నాయకుడిగా, ఉన్నతమైన ప్రభుత్వాధికారిగా ఎదగాలని కోరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలను గోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరో ప్రత్యేకత ఏమిటి అనగా లోటస్ ల్యాప్ పాఠశాలలోని 5,6,7,8,9. తరగతుల విద్యార్థులు నిర్వహించిన పదవ తరగతి ఆంగ్ల ప్రశ్నాపత్రాన్ని అవలీలగా ఎటువంటి ఒత్తిడి ,భయం లేకుండా విద్యార్థులు వ్రాయడం జరిగింది. ఈ పరీక్షకు విద్యార్థుల తల్లిదండ్రులే పరీక్ష పర్యవేక్షకులుగా ఉండడం జరిగింది. ఈ స్నాతకోత్సవ వేడుకలలో బోర్డు పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పరీక్ష పర్యవేక్షకులుగా ఉన్న తల్లిదండ్రులకు గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ వేడుకలలో విద్యార్థులు తమ ప్రసంగాలు ,నృత్య ప్రదర్శనలతో ఆహుతులను అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి నాగలక్ష్మి , ఇంచార్జ్, షాను, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.




















